www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 సోమవారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 29, జనవరి 2024

సంపుటి: 5 సంచిక: 250, పేజీలు: 12, వెల: రూ.5/-

## బడ్జెట్ సమావేశాల్లోనే కులగణన తీర్మానం

**ఫిబ్రవరి 2వ వారంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న మంత్రి పొన్నం**

**వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ చేపట్టి, పూర్తిచేసే యోచనలో సర్కారు**

**అధ్యయనానికి బృందాలు.. కర్ణాటక, బిహార్, ఆంధ్రప్రదేశ్‌లో పర్యటన**



హైదరాబాద్, (వెలుతురు): కులగణనపై రేవంత్ సర్కారు మరింత వేగంగా అడుగులు వేస్తోంది. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను మొదలుపెట్టి, పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ఉంది. ఈమేరకు.. ఫిబ్రవరి రెండోవారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించి, ఆ సమయంలోనే తీర్మానం ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రక్రియ మొత్తాన్ని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అప్పగించారు. బిల్లు ముసాయిదా తయారీ బాధ్యతలను ఆయన నిర్వర్తించనున్నారు. బడ్జెట్ సెషన్స్‌లో ఆయనే ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్టు సమాచారం. ఎన్నికల ప్రచారంలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అనంతరం మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా మూడు కార్పొరేషన్ల ఏర్పాటు అంశాలను కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ప్రస్తావించింది. తన మేనిఫెస్టోలోనూ వాటిని ప్రముఖంగా పొందుపరచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే.. సీఎం రేవంత్ ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. దేశంలో కులాలవారీ లెక్కలకు సంబంధించిన సర్వే చివరిసారిగా 1931లో జరిగింది. అంటే దాదాపు 93ఏళ్ల క్రితం. నాటి నుంచి కులాలవారీ లెక్కలకు ఆ గణాంకాలు, వివరాలే ఆధారంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పలు రాష్ట్రాల ప్రభుత్వాలు గత ఏడాది నుంచీ కులగణనకు నడుంబిగించాయి. బిహార్‌లో ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తికాగా.. కర్ణాటకలో కులగణన పూర్తయినా నివేదిక విడుదల చేయడానికి అక్కడి కాంగ్రెస్ సర్కారు వెనుకాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ సర్కారు సర్వే చేస్తోంది.

**అధ్యయనానికి బృందాలు..**

తెలంగాణలో కులగణనకు సిద్ధమైన సర్కారు.. అందుకు అవలంబించాల్సిన విధానాలు, తీసుకోవాల్సిన చర్యల గురించి తెలుసుకోవాలని నిర్ణయించింది. ఇందుకోసం దేశంలో ఇప్పటికే కులగణన చేపట్టిన, లేదా చేస్తున్న రాష్ట్రాలకు వెళ్లి అధ్యయనం చేసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బిహార్‌లో నితీశ్ సర్కారు కులగణన ప్రక్రియను రెండు దఫాలుగా నిర్వహించింది. ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తయినప్పటికీ.. సేకరించిన వివరాల్లో కొన్నింటిని ప్రభుత్వం తనకు అనుకూలంగా మలుచుకున్నదనే ఆరోపణలు వినిపించాయి. దీంతో బీహార్ కులగణన అంశం సుప్రీంకోర్టుకు చేరింది. ఇక కర్ణాటక ప్రభుత్వం కూడా సోషియో ఎకనమిక్ అండ్ ఎడ్యుకేషన్ సర్వే పేరుతో కులగణనను నిర్వహించింది. మరోవైపు ఏపీ ప్రభుత్వం కూడా ఇటీవలే ఈ ప్రక్రియను ప్రారంభించింది. ఆయా రాష్ట్రాల్లో కులగణనకు అవలంబించిన, అనుసరిస్తున్న విధానాలపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కొంతమంది అధికారులు, మేధావులతో కూడిన బృందాలను ఏర్పాటుచేయనున్నట్టు సమాచారం.



## త్వరలోనే కేబినెట్ విస్తరణ

**కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్**

**మంత్రివర్గంలోకి కోదండరామ్ చేరిక ఖాయం**

హైదరాబాద్,జనవరి28 (వెలుతురు): నాలుగు ఎమ్మెల్సీల ఎన్ఇనక ముగియడంతో ఇప్పుడు కేబినేట్ విస్తరణపై సర్వత్రా చర్చ మొదలయ్యింది. గవర్నర్ కోటాలో ఇద్దరు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే కోటాలో ఇద్దరు ఎన్నికలయ్యారు. దీనికితోడు కొన్ని మంత్రి పదవులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో ఈ నలుగురిలో ఇద్దరు మంత్రి పదవులకు అర్హులన్న విషయం చర్చ సాగుతోంది. ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుడు కోదండరామ్ ను తోణం కేబినేట్‌లోకి తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఖాళీగా ఉన్న విద్యాశాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణ నూతన విద్యా శాఖ మంత్రిగా ప్రొఫెసర్ కోదండరాం నియమితులయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మలి దశ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఆయనకు రేవంత్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది.

మిగతా.. 2లో

## కారు పోయింది సర్వీసింగ్‌కు కాదు.. షెడ్డుకు..!

- మీకు సీఎం పదవెందుకు?.... బార్, మసీదు చాలదా?
- తెలంగాణకు పట్టిన దరిద్రం కేసీఆర్ కుటుంబమే
- ప్రజలకు పట్టిన ఆ దరిద్రాన్ని వదిలించేందుకు పోరాడింది బీజేపీయే
- పాత సామానోళ్లు కూడా కార్‌ను కొనేందుకు సిద్ధంగా లేరు
- కేటీఆర్ వ్యాఖ్యలపై బండి సంజయ్ ఫైర్...
- దేవుడిని నమ్మని కేటీఆర్‌కు ఓటెందుకు వేయాలని ప్రశ్న



కరీంనగర్ జిల్లా, వెలుతురు జనవరి 28: హిందూ మతం గురించి మాట్లాడే బండి సంజయ్‌కు రాజకీయాలెందుకని, మతం పెట్టుకుంటే చాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. “24 గంటలు తాగి పండే మీ అయ్యకు సీఎం పదవెందుకు? బార్ పెట్టుకుంటే చాలదా? నిత్యం మసీదులు, ముస్లింలని మాట్లాడే నీకు రాజకీయాలెందుకు మసీదు ఏర్పాటు చేసుకుంటే సరిపోదా?”అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్ కు కండకావరమెక్కి మాట్లాడుతున్నారని, అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. ఆదివారం రోజున సాయంత్రం ఉప్పల్ ఆర్వోబీని పరిశీలించేందుకు వచ్చిన బండి సంజయ్ ను కేటీఆర్, వినోద్ కుమార్ చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రతినిధులు ప్రస్తావించగా పై విధంగా స్పందించారు. ఆయనేమన్నారంటే..

కేటీఆర్ కు కండకావరం తలకెక్కింది. నేను హిందూ ధర్మం కోసం మాట్లాడితే మతం పెట్టుకోవాలట.. సిగ్గు లేకుండా మాట్లాడుతున్నడు.

మీ అయ్య 24 గంటలు తాగి పండుకుంటున్నడు కదా... మీ అయ్యకు సీఎం పదవి ఎందుకు? బార్ పెట్టుకుంటే సరిపోతుంది కదా? నువ్వు మాట్లాడితే ముస్లింల గురించి మాట్లాడుతున్నవ్ కదా.. హిందూ ధర్మమంటే నీకు గిట్టదు కదా.. మసీదు పెట్టుకో.. నీకు రాజకీయాలెందుకు?

రాష్ట్రంలో 99 శాతం మంది దేవుడిని నమ్మేవాళ్లున్నారు. నేనడుగుతున్న. కేటీఆర్ దేవుడిని నమ్మని నాస్తికుడు దేవుడిని నమ్మేవాళ్లు నాస్తికుడి ఎందుకు ఓటేయాలో ఆలోచించాలి. కోట్ల రూపాయల ఆదాయం సంపాదించడానికే యాదగిరిగుట్టను నిర్మించామని చెప్పిన మూరు?డు కేటీఆర్. ఇకనైనా తెలంగాణకు పట్టిన దరిద్రం కేసీఆర్ కుటుంబం. మీ అరాచకాలను, అహంకారంపై పోరాడి తరిమి కొట్టింది బీజేపీయే.

కారు సర్వీసింగ్‌కు పోయిందట.... తాగి కారు నడిపే మీ అయ్యలాంటోళ్ల వల్లే కారు షెడ్డుకు పోయింది. రిపేర్‌కు కూడా పనికిరాకుండా పోయింది. పాత సామానోళ్లు కూడా ఆ డొక్కు కారును కొనే పరిస్థితి లేదు. కేటీఆర్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ పాలనలో ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారో చెప్పాలి. మేం రాబోయే ఎన్నికల్లో మోదీ చేసిన అభివృద్ధి, ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారనే వివరాలను పూర్తి స్థాయిల్ ప్రజల్లోకి తీసుకెళతాం... ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే... రాసి పెట్టుకోండి. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నాన్ లోకల్. ఆయన ఏనాడూ కరీంనగర్ ప్రజలను పట్టించుకోలేదు. ఏనాడూ ప్రజలను కలవలేదు. ఎన్నికలొస్తున్నాయని తెలిసి డ్రామాలాడుతున్నడు.. ఆయన మాటలను ఎవరూ పట్టించుకోరు.



## బీసీ ఉద్యోగులకు ప్రమోషన్‌లో రిజర్వేషన్లు కల్పించాల్సిందే...

**బీసీలకు దామాషా పద్ధతుల రిజర్వేషన్లు పెంచాలి**

**ఎల్ఐసి ఓబీసీ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్**

హైదరాబాద్ వెలుతురు జనవరి 28: దేశవ్యాప్తంగా ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు విద్యా ఉద్యోగాల్లో జనాభా దామాస ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఓబీసీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు నివ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఆదివారం రోజున హైదరాబాదులోని ఎల్ఐసి ప్రధాన కార్యాలయంలో ఓబీసీ ఉద్యోగుల సంఘం జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ఎల్ఐసి ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అజయ్ %జుఅవతీస్త్రఎ% అధ్యక్షత వహించగా దేశంలోని 24 రాష్ట్రాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఏ రిజర్వేషన్ కి వర్గానికి లేనటువంటి క్రిమిలేయను బీసీలపై బలవంతంగ బీసీల పై విధించడం మూలంగా బీసీ రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలు కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, దేశవ్యాప్తంగా బీసీ కులగనణ నిర్వహించి బీసీలకు జనాభ దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో, కేంద్ర రంగ సంస్థల ఉద్యోగాలలో ఓబీసీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం గుర్తింపుని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఓబీసీ ఉద్యోగులకు పోస్టింగులు బదిలీలు ప్రమోషన్లలో న్యాయం చేయాలని ఆయన కోరారు ఓబీసీ ఉద్యోగుల రక్షణ కొసం పోరాడుతానని శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు.

ఆల్ ఇండియా ఎల్ఐసి ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ స్థానిక ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు కార్యాలయంలో ఈరోజు జరిగినది ఈ మీటింగ్ నందు ఆల్ ఇండియా ఓబీసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ యోగేంద్ర చౌదరి, జనరల్ సెక్రెటరీ శ్రీ కుమార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎనిమిది జోనల్ ఆఫీస్ నుంచి 32 మంది ప్రతినిధులు పాల్గొన్నారనీ ఈ సమావేశంలో ముఖ్యులు శ్రీ నాగ రాజేశం మాట్లాడుతూ భారతదేశంలో భీమా రంగ సంస్థలో పనిచేస్తున్న ఓ బి సి అసోసియేషన్ సభ్యులు ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మరియు ఓబీసీ ఉద్యోగులకు న్యాయపరంగా రావలసిన రాయితీల గురించి వారి హక్కుల సాధన కోసం మీతో కలిసి ప్రయత్నిస్తూ అవసరమైతే పోరాటం చేయుటలో కూడా వెనకాడబోమని వెల్లడించారు.



## సంపదకు సృష్టికర్తలు బిల్డర్స్

**మిమ్మల్ని కాపాడుకొని ప్రోత్సహించే బాధ్యత మాది**



**బిల్డర్స్‌ను కాంట్రాక్టర్లుగా చూడం.**

**సంపద సృష్టించే సృష్టికర్తలుగా చూస్తున్నాం..**

**జాతి నిర్మాణానికి బిల్డర్స్ చేస్తున్న కృషికి అభినందనలు**

**పెట్టుబడులకు తెలంగాణ అన్ని రకాలుగా అనుకూలం**

**హైటెక్స్‌లో జరిగిన బిల్డర్స్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్ వెలుతురు జనవరి 28: ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిల్డర్స్ ను కాంట్రాక్టర్లు గా చూడటం లేదని, సంపద సృష్టించే సృష్టికర్తలు గా చూస్తున్నదని, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సంపదను సృష్టించే సృష్టి కర్తలను కాపాడుకొని ప్రోత్సహించే బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు. ఆదివారం హైటెక్స్ లో జరిగిన బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 31వ కన్వెన్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భట్టి హాజరయ్యారు. రెండవ రోజు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజలను చేసి ప్రారంభించారు. కన్వెన్షన్ వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించి వాటి తయారీ, ఉపయోగం గురించి అడిగి తెలుసుకున్నారు. “బిల్డింగ్ త్రూ టైం, టెక్నికల్ వాల్యూమ్” పుస్తకాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ప్రతినిధులను ఉద్దేశించి డిప్యూటీ సీఎం మాట్లాడారు. దేశంలో జరుగుతున్న నిర్మాణ రంగాల్లో తెలుగు రాష్ట్రాల కాంట్రాక్టర్ల కాంట్రిబ్యూషన్ ఎక్కువగా ఉన్నదని, దేశ సంపదను సృష్టించడంలో తెలుగు రాష్ట్రాల బిల్డర్స్ కీలక భూమిక పోషిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వారిని ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పారు.

భారతదేశం ప్రజాస్వామిక, సంక్షేమ రాజ్యమని అన్నారు. “దేశంలో సంక్షేమ రాజ్యం అమలు కావాలంటే సంపద కావాలని, సంపద సృష్టించే సంస్థలు వచ్చినప్పుడే ప్రజల సంక్షేమ అవసరాలను ప్రభుత్వాలు తీర్చగలవని అన్నారు. సంపద సృష్టించేటు వంటి సంస్థలను గాయ పరిచే ఆలోచన ఇందిరమ్మ రాజ్యంలో ఉండబోదని అన్నారు. నిర్మాణ రంగంలో వచ్చిన అనేక విప్లవాత్మక మార్పులతో దేశంలో నిర్మాణ రంగం చాలా ముందుకు దూసుకు పోతున్నదని వివరించారు.

బ్యాంకు గ్యారంటీ రుణాలు తెచ్చుకొని నిర్మాణ రంగంపై పెట్టుబడి పెట్టిన సంస్థలకు సకాలంలో బిల్లులు రాకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందుల కారణంగా నాడు మార్కెట్లో ఒక వెలుగు వెల్గినటు వంటి ప్రముఖ నిర్మాణ రంగ సంస్థలు నేడు కనిపించకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వతహాగా నిర్మాణ రంగంలో రాణిస్తూ జాతి నిర్మాణానికి బిల్డర్స్ చేస్తున్న కృషిని వివరిస్తూ వారికి అభినందనలు తెలిపారు.

మిగతా.. 2లో

## కెసిఆర్ ప్రమాణానికి ముహూర్తం ఖరారు

**ఫిబ్రవరి 1న ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం**



హైదరాబాద్,జనవరి28(వెలుతురు): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 1వ తేదీన ఎమ్మెల్యేగా కెసిఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్పీకర్ ఛాంబర్‌లో ఆయన ప్రమాణం చేస్తారు. మొననటి అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గజ్వేల్ నుంచి ఎన్నికయ్యారు. తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ఇప్పటి వరకు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఇప్పుడు కాస్త కోలుకోవడంతో అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1వ తేదీన మంచిరోజు కావడంతో.. అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్.. కామారెడ్డి, గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే, కామారెడ్డిలో అనూహ్యంగా ఆయన ఓటమిపాలయ్యారు. గజ్వేల్ నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం చెందగా.. కాంగ్రెస్ విజయఢంకా మోగించింది. దీంతో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయి.. కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటైంది. ఓటమి నేపథ్యంలో నాటి సీఎం కేసీఆర్ తన రాజీనామా లేఖను నేరుగా గవర్నర్‌కు పంపించి.. అక్కడి నుంచి ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్‌కు వెళ్లారు.

ఈ క్రమంలో ఓ రోజు రాత్రి కేసీఆర్ ఇంట్లో కాలు జారి కింద పడ్డారు. ఈ ఘటనలో ఆయన తుంటి ఎముక విరిగిపోయింది. యశోద ఆస్పత్రిలో చేర్పించగా.. శస్త్రచికిత్స చేసి తుంటి ఎముక రీప్లేస్ చేశారు. 8 వారాలు రెస్ట్ తీసుకోవాలని వైద్యులు సూచించగా.. కేసీఆర్ బెడ్ రెస్ట్‌లో ఉన్నారు. ఇప్పుడు కాస్త కోలుకోవడంతో ప్రజా క్షేత్రంలోకి వచ్చేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు కూడా ఉండటంతో.. ఎన్నికల కదన రంగంలోకి దూకేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ముందుగా ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.





# టీయచ్ఆర్ వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేత

**నంగునూర్ మండలం వెలుతురు జనవరి 28:** పాలమాకుల గ్రామంలో టీయచ్ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ నంగునూర్ & చిన్నకోడూరు మండల స్థాయి వాలీబాల్ టోర్న మెంట్ నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో వాలీ బాల్ టోర్నమెంట్ చింటు ఇమ్రాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో మొత్తం 25 జట్లు పాల్గొన్నాయి ఇందులో భాగంగా ఆదివారం ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి రావడం జరిగింది. ఫైనల్ మ్యాచ్లో టీయచ్ఆర్ పాలమాకుల v చంద్రాపూర్ ఫైనల్ లో తలబడగా చంద్రాపూర్ పైన టీయచ్ఆర్ పాలమాకుల టీం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో రాగుల సారయ్య PACS చైర్మన్ కోల రమేష్ గౌడ్ సర్పంచ్ కుమార్ ఉప సర్పంచ్ ఓజాల్ బీఆర్ యస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకట్ యాదవ్ బీఆర్ యస్ సీనియర్ నాయకులు ఏల్పులు ఐలయ్య నరేష్ గౌడ్ రమేష్ గౌడ్ పంగ రవి దాము కనకరాజు జానీ సంపత్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు...

**- బావుపేటలో విచ్చల విడిగా మధ్యం అమ్మకాలు.**

**- పట్టించుకొని అధికారులు.**

**కరీంనగర్ వెలుతురు జనవరి 28:** జిల్లాలోని కొత్తపల్లి మండలంలోని బావుపేట గ్రామంలోని తమిళ కాలనీ మరియు పరిసర గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది. రాత్రింబవళ్ళు మత్తులో యువత, అలాగే దినసరి కూలీలు జోగుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్టు షాపులను ఏర్పాటు చేసి అధిక ధరలకు మద్యంను విక్రయిస్తున్నారు. వివరాలలోకి వెళ్తే కొత్తపల్లి మండలంలోని గ్రామాలలో విచ్చలవిడిగా కల్తీ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూడా బెల్ట్ షాపుల దందా జోరుగా కోనసాగుతుంది. బ్రాందీ షాపు పక్కన, దాబాలు,మరియు కిరాణా దుకాణాలు, చాయ్ హోటల్లలో కూడా మద్యం అమ్మకాలు జోరుగా కొన సాగుతున్నాయి. వైన్స్‌షాప్ యజమానులు కిరాణాషాపులను, దాబాలను ప్రోత్సహించి అంతా మేమే చూసుకుంటామని భరోసా కల్పిస్తున్నారని సమాచారం. బెల్ట్‌షాపుల కారణంగా ప్రతీ గ్రామంలో మద్యం ఏరులైపారుతుంది. విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా కానీఅధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బెల్టు షాపులలో మద్యం అమ్ముతున్న వారిపై తగు చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను మూసివేయాలని అసిఫ్ నగర్ కు చెందిన తమిళ కాలనీ ప్రజలు మీడియాతో మాట్లాడారు.




ఈయొక్క కార్యక్రమంలో నాగని శ్రీనివాస్, ఓర్సు రాజు, జాగిరి రవి, హోటల్ అంజన్న, హైదర్, జ్యోతి, కమల, కుప్పమ్మ, లక్ష్మీ, అలిమేలు,తార, చంద్రకళ, ఓర్సు లక్ష్మీ, ఓర్సు విజయ్ మరియు తమిళ కాలనీ ప్రజలు మహిళలు, పురుషులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ పథకాలను డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ఒకటో డివిజన్లో పీఎం విశ్వకర్మ యోజన,**

**ఆయుష్మాన్ భారత్ పథకాల నమోదు కార్యక్రమం.**

**కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్.**

**కరీంనగర్, వెలుతురు జనవరి 28:** నగరపాలక సంస్థ 1వ డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీలో పీఎం విశ్వకర్మ యోజన, ఆయుష్మాన్ భారత్ పథకాల నమోదు కార్యక్రమం జరిగింది . ఇట్టి నమోదు కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లా డారు. కేంద్ర సంక్షేమ పథకాలను డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ యోజన రిజిస్ట్రేషన్ అనంతరం ఎంపికైన అభ్యర్థు లకు రూ.15,000 గ్రాంట్ , మొదటి విడతలో రూ. 1 లక్ష మరియు రెండవ విడతలో రూ.2 లక్షల రుణం అందుతుందని తెలిపారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా రూ. 5 లక్షల ఉచిత వైద్య సదుపాయం అందుతుందని డివిజన్ లోని అర్హులైన ప్రజలందరూ ఇట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ఏమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాద పూర్వక భేటీ..

**రాజేంద్రనగర్ వెలుతురు జనవరి 28:** ఆదివారం రోజున రాజేంద్రనగర్ ఏమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వక భేటీ అయ్యారు... తన నియోజకవర్గం రాజేంద్రనగర్ లోగాల శంషాబాద్ మండలం కొత్వల్గుడా, బహదూర్ గూడా, ఘన్సిమియా గూడా గ్రామలలో గల భూ సంబంధ సమస్యలు పరిష్కారం చూపాలని అలాగే నియోజకవర్గం అభివృద్ధికి ప్రతేక నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. దీనికి గాను సీఎం గారు సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయ ఉదేశ్యం లేదని.. కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు వస్తున్నా వార్తలో వాస్తవం లేదని అన్నారు.



# సంపదకు సృష్టికర్తలు బిల్డర్స్

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్ చాలా అందమైన పట్టణమని పెట్టుబడులకు అనువైన ప్రాంతమని వివరించారు. తెలంగాణ రాష్ట్రం వాతావరణ పరంగా, ఆర్థికపరంగా, భాషా పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేశంలో ఉన్నటు వంటి వారు ఇక్కడికి వచ్చి స్థిరపడి వ్యాపారాలు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుందని చెప్పారు.

తెలంగాణకు వచ్చి సంపద సృష్టించే వారికి కావాల్సిన సహాయ సహకారాలు ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్ రెడ్డి, చైర్మన్ బి.శ్రీనయ్య లు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు చేసిన నిర్మాణ పనులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని దీంతో చాలామంది కాంట్రాక్టర్లు ఆర్థిక సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు ప్రభుత్వం ఇచ్చి రావాల్సిన బకాయిలను వీలైనంత త్వరగా ఇప్పించాలని కోరారు. ఇరిగేషన్ ప్రాజెక్టులో నిర్మాణం చేసే కాంట్రాక్టర్లకు కొన్ని పన్నుల నుంచి ఇచ్చే మినహాయింపు, రాయితీలను భవన నిర్మాణం కాంట్రాక్టర్లకు కూడా ఇవ్వాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ సచితానంద రెడ్డి, రాష్ట్ర చైర్మన్ దేవేందర్ రెడ్డి, కో వైస్ చైర్మన్ డి.వి.ఎన్ రెడ్డి, నేషనల్ కన్వెన్షన్ చైర్మన్ ఆర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కేబినేట్ విస్తరణ

**మొదటిపేజీ తరువాయి..**

ఈ క్రమంలో త్వరలోనే ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఈ పదవి అప్పగించే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లోనే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ పార్లమెంట్ ఎన్నికల కంటే ముందే చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానానికి విన్నవించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి మంత్రి పదవులు కేటాయించాలనే దానిపైనా సీఎం సూచనల మేరకు కాంగ్రెస్ పెద్దలు దృష్టి సారించినట్లు సమాచారం. ప్రభుత్వ సిఫార్సుల మేరకు ఇటీవల గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం , అమరుల్లా ఖాన్‌ల నియామకానికి గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోద ముద్ర వేశారు. ఈ ఎమ్మెల్సీల కోసం అంతకు ముందు పలువురి పేర్లు పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీ, అలీ మస్కతి, జాఫర్ జావీద్, పేర్లు కూడా పరిశీలనకు వచ్చాయి. షబ్బీర్ అలీకి ప్రభుత్వ సలహాదారు పదవిని కట్టబెట్టారు. దీంతో ఆయన ఎమ్మెల్సీ రేసు నుంచి వైదొలిగారు. త్వరలోనే 54 కార్పొరేషన్లకు ఛైర్మన్లు నియమించనుంది తెలంగాణ ప్రభుత్వం. పార్లమెంట్ ఎన్నికల నాటికి నామినేటేడ్ పదవుల భర్తీతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక వర్గాలను, సంఘాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రొఫెసర్ కోదండరాం ప్రధాన పాత్ర పోషించారు. తెలంగాణ వచ్చాక తెలంగాణ జన సమితిని స్థాపించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారు. దీంతో కోదండరామ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తారని వార్తలు వచ్చినప్పటికీ...మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిని ఛైర్మన్ గా ఎంపిక చేసింది. కోదండరాంను మంత్రిని చేసి విద్యాశాఖను అప్పగిస్తే ప్రొఫెసర్‌గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

మొత్తంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కోదండరామ్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.



## నూతన మణికంఠ హోటల్ ప్రారంభోత్సవం

**కార్యక్రమంలో పాల్గొన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ జహీరాబాద్ సురేష్ షేట్కార్**

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 28 :** సంగారెడ్డి జిల్లా నారాయణాఖేడ్ నియోజికవర్గం సిర్గాపూర్ మండల్ గ్రామానికి చెందిన సంగమేశ్వర్ స్వామి సంగారెడ్డిలో నూతన మణికంఠ హోటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ జహీరాబాద్



సురేష్ షేట్కార్ పాల్గొని రిబెన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనిష్ పటేల్, న్యాయవాది వైజనాథ్ పటేల్, సంజీవ్ పటేల్,శంకర్, సతీష్ స్వామి,తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర


**మల్లన్న స్వామి దీవెనలు ప్రజలపై ఉండాలి : కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**వెలిమెల గ్రామం వెలుతురు జనవరి 28:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు

## ఐలాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన మల్లన్న స్వామి మరియు రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

**దర్శించుకున్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

**అమీన్ పూర్ మండలం వెలుతురు జనవరి 28:** అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలో వైభవంగా నిర్వహించిన మల్లన్న స్వామి మరియు రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు

## కిష్టారెడ్డిపేట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**ఐలాపూర్ వెలుతురు జనవరి 28:** ఐలాపూర్ క్రికెట్ గ్రౌండ్ లో నీరుడి సుదర్శన్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కిష్టారెడ్డిపేట్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా హాజరై ఇరు జట్టుల క్రీడకారులందరిని అభినందించి, విజేతలకు బహుమతులను అందజేసిన సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్.







## ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**తెలకొండపల్లి, వెలుతురు న్యూస్:** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల కేంద్రంలో ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం నూకం నరసింహ s/o రామచంద్రయ్య ఇంటి ఫినిషింగ్ నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత & మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేశ్ తన ట్రస్ట్ ద్వారా సహకారం చేశారు. వారి కుటుంబం ఇంటి ఫినిషింగ్ నిర్మాణానికి సహకరించిన తలకొండ పల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, రవికుమార్, దశరథ, వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో అన్ని కాలనీలను అభివృద్ధి చేస్తాం

**- బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీలత అనిల్ కుమార్**

**తుర్కయంజాల్,వెలుతురు:** ఉమార్ ఖాన్ గూడలో ఉన్నటువంటి అన్ని కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం నాడు డ్రైనేజీ పనులను ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ... దశలవారీగా గ్రామంలో ఉన్నటువంటి అన్ని కాలనీలను కూడా అభివృద్ధి చేస్తూ గ్రామ అభివృద్ధి



కోసం తమ వంతుగా ప్రయత్నం చేస్తామని భవిష్యత్తులో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేటం దుకు ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. డ్రైనేజీ పనుల కోసం రూ. 23 లక్షలతో పనులు ప్రారంభించడం జరుగుతుందని పార్టీలకతీతంగా వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, తుర్కయంజాల్ చైర్ పర్సన్, మల్రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి అనురాధ, సహకారంతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నల్ల బాల్ రెడ్డి, తుల సుధాకర్ గౌడ్, నల్ల మల్లారెడ్డి, తూల వెంకటేష్ గౌడ్, సానం వెంకటేష్ గౌడ్, బండారు దానయ్య, ఓనమాల లక్ష్మారెడ్డి, తూల బాలు గౌడ్, గడ్డం వినయ్, నల్ల ధనుష్ రెడ్డి కాలనీవాసులు అలాగే మున్సిపల్ సిబ్బంది పంది మురళి, గడ్డం శేఖర్, యాదగిరి, బాలయ్య, జయమ్మ, కలమ్మ, మంజుల, నరేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) శంకర్పల్లి మండలశాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

**శంకర్‌పల్లి జనవరి 28 (వెలుతురు):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కాలసూచి 2024 ను చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగింది. తపస్ క్యాలెండర్ విద్యార్థులలో ఉపాధ్యాయులలో దేశభక్తి భావాలను పెంచే విధంగా ఉందని మహనీయుల చిత్రపటాలతో రూపొందించడం బాగుందని తపస్ ను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేను ఏ పాఠశాలకు వెళ్లిన




ముందుగా అక్కడ మరుగుదొడ్లు శుభ్రంగా ఉన్నాయా? లేవా? అని పరిశీలిస్తాను అవి సక్రమంగా ఉంటేనే పిల్లల హాజరు శాతం పెరిగి విద్యాభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తక్షణమే సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. 317 జీవోను సవరించి స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వెంటనే చేపట్టి బదిలీలు జరపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డిఏ లను వెంటనే ప్రకటించాలని అన్నారు. తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వెంటనే అమలుపరచాలని అన్నారు.
ఇదే స్ఫూర్తితో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల ప్రగతి కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు జంగయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీను, రాజేందర్,జంగయ్య, చంద్రశేఖర్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, యాదయ్య, సామాజిక కార్యకర్త మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా డా.మల్లు రవి

**శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్‌పల్లి, వెలుతురు:** రాష్ట్రానికి అవసరమైన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, మల్లు రవి నాయకత్వంలో సాధిస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి టిపిసిసి సభ్యులు డా. సత్యం శ్రీరంగం ఆశ భావం వ్యక్తం చేసారు. ఢిల్లీ లో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన డా. మల్లు రవి తెలంగాణ భవన్ లో రెసిడెంట్ కమీషనర్ గౌరవ్ ఉప్పల్ చేతులమీదుగా ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే



అనిరుధ్ రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మల్లు రవి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్టానికి రాజ్యాంగ బద్ధంగా రావల్సిన హక్కుల గురించి పెండింగ్ ప్రాజెక్టుల తో పాటు, రైల్వే లైన్లు, ఇండస్ట్రియల్ తీసుకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు.



మైలారంలో స్వయంబు శ్రీ మల్లిఖార్జున స్వామి ని దర్శించుకుంటున్న బండి సంజయ్.



గజమాలతో ఘనంగా సత్కరిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు బిజెపి నాయకులు.

## ఘనంగా స్వయంబు శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర

**జాతరకు హాజరయినా కరీంనగర్ ఎంపీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్.**

**పూలు చల్లి, గజమాలతో స్వాగతం పలికిన ఆలయా కమిటి, గ్రామ ప్రజలు.**

**ప్రత్యేక పూజలు చేసిన బండి.**

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బండి సంజయ్ పర్యటన.**

**తొలిసారి హాజరువడం తో పెరిగిన అభిమానుల ఫోటో షూట్ సందడి.**

**స్వయంబు మానసదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**గన్నేరువరం, వెలుతురు జనవరి 28:** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారంలోని స్వయంభూ శ్రీ మల్లిఖార్జున స్వామి జాతరకు విచ్చేసిన బీజేపీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్. పూలు చల్లి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ, మైలారం గ్రామస్తులు. పూజారుల వేద మంత్రొచ్చరణల మధ్య స్వయంభూ శ్రీ మల్లిఖార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన బండి సంజయ్.
గన్నేరువరం మండల కేంద్రంలోని నర్సింహాస్వామి దేవాలయం, ఖాసీంపేట్ లోని స్వయంబు శ్రీ మానసా దేవి అమ్మవారి ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

**మండల కేంద్రం లో బిజెపి కార్యకర్తకు పరామర్శ.**

గన్నేరువరం మండల కేంద్రంలోని బిజెపి సీనియర్ నాయకులు మండల ఉపాధ్యక్షులు మునిగంటి సత్తయ్య తండ్రి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో ఆలయకమిటి చైర్మన్ వారాల పర్శరాములు, కమిటీ సభ్యులు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం, మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, సీనియర్ నాయకులు విలసాగరం రామచంద్రం, ఏలేటి చంద్రారెడ్డి, కరీంనగర్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్, జిల్లా అధికార ప్రతినిధి ఎదమ సత్యనారాయణ, మండల అధ్యక్షులు నగునూరి శంకర్, కొలిపాక రాజు, ఏనుగుల అనిల్, తిప్పర్తి నికేష్, కరీంనగర్ జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ మచ్చ మురళి, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి పరశురాం గౌడ్, మండల కార్యదర్శి బుర్ర



స్వయంబు శ్రీ మానస దేవి ఆలయంలో..

శ్రీనివాస్ గౌడ్, జక్కనపెల్లి సత్తయ్య, రంగనవేణి శ్రీనివాస్, బూట్ల జగన్ మోహన్, అటికం రామచంద్రం, బామండ్ల రాజు, నందికొండ సురేందర్ రెడ్డి, బొమ్మ మహేష్ గౌడ్, కొంకటి రవి, గణేష్, కృష్ణ మూర్తి, సురేందర్ రెడ్డి, శ్రావణ్, దొమ్మటి రాజేందర్ గౌడ్, స్వామి, సురేష్, మల్లేశం, అంజి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా

**- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**ప్రభుత్వాలు పోటీ పడి పని చేయాలి: మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి**

**కొల్చారం, జనవరి 28 (వెలుతురు న్యూస్):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో నూతనంగా నిర్మించిన ఏటిగడ్డ మాందాపూర్, జలాల్పూర్, కొంగోడు గ్రామాలలోని గ్రామపంచాయతీ భవనాలను ఆదివారం నర్సాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. మాందాపూర్ గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సునీత లక్ష్మారెడ్డి, మదన్‌రెడ్డిలు నూతన పంచా యతీ భవనాన్ని ప్రారంభించగా గ్రామ సర్పంచ్ పేరోల్ల విష్ణు వర్ధన్ రెడ్డి వారిని శాలువాలతో సత్కరించి గౌరవించారు. అనం తరం సునీత లక్ష్మారెడ్డి, మదన్ రెడ్డిలు సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డితో పాటు పంచాయతీ పాలక వర్గం సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు సకాలంలో అందిందని, నిరంతరాయంగా ఉచిత కరెంటు అందేదని, ఎరువులకు కొరత లేకుండా ఉండేదని గుర్తు చేశారు.





ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన పంచాయతీ భవనాలు ప్రారంభం

కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రైతుబంధు వేయలేదని, కరెంటు సరఫరా లో కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. యీయేడు కొల్చారంలో వరి నాట్లు వెనుకబడ్డాయన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన పేరిట స్వీకరించిన దర ఖాస్తులను వెంటనే అమలు చేయాలన్నారు. తాను నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. మాందాపూర్ ప్రజలు గతంలో కూడా తమ గ్రామానికి బీటీ రోడ్డు కావాలని అడిగారని వచ్చే వానాకాలం లోపల బీటీ రోడ్డు పనులు పూర్తిచేసేలా కృషి చేస్తానన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఒకదానికి మించి ఒకటి పోటీ పడుతూ పనిచేసి ప్రజల అవసరాలు తీర్చాలని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన అనేక అభివృద్ధి పనులను రద్దు చేసిందని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, ఎంపీపీ మంజులా కాశీనాథ్, పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్, మాందాపూర్ గ్రామ సర్పంచ్ పేరోళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, పంచా యతీ పాలకవర్గం సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్పల్లిలో మెఘా గ్యాస్ అవగాహనపై 5కే రన్ నిర్వహణ

**శంకర్‌పల్లి జనవరి 28 (వెలుతురు):** మేఘ గ్యాస్ ( పి యన్ జి )ఆధ్వర్యంలో శంకరపల్లి మున్సిపల్ లోని బీడీల్ చౌరస్తా నుండి సంగారెడ్డి రోడ్డు సింగపూర్ టవర్ వరకు 5కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా శంకర్ పల్లి సీఐ వినాయక రెడ్డి, యస్ ఐ సంతోష్ కుమార్, పాల్గొన్నారు. ఈ సంస్థ సీనియర్ మేనేజర్ జి.రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం జరుపుటకు ప్రధాన కారణం పైప్డ్ నేచరల్ గ్యాస్ పై అవగాహనా నిమిత్తం ఈ పి యన్ జి గ్యాస్ అనేది పరిశుభ్రమైన, చౌకైనా, సూరక్షితమైన, అత్యంత పర్యావరణ అనుకూల ఇంధనాల్లో ఒకటి, ఇది ఒక ఉత్తమనా ఎంపిక అని, ఇది నేరుగా మీ ఇంటి వంటగదికి సరఫరా అవుతుంది.

ఈ గ్యాస్ సంవత్సరం లో 365రోజులు 24/7 నిరంతరం సరఫరా అందుబాటులో ఉంటుంది. దీని వలన ప్రజలకు ఎలాంటి ప్రాణాపాయ భయం లేదు ఇది గాలి లో తేలికగా కలిసి పోతుంది, ఎక్కడైనా గ్యాస్ లీక్ అయినా వెంటనే ఆటోమేటిక్‌గా గ్యాస్ సరఫరా నిలిచిపోతుందని, ఈ గ్యాస్ కూడా మార్కెట్ రేట్ కంటే చౌకా ధరకే లాభ్యం అవు తుంది. రెండు నెలలకు ఒకసారి మీటర్లు యొక్క రీడింగ్ యూనిట్




ప్రకారం బిల్ చేలిస్తే సరిపోతుంది.

మీరు ఎక్కడ తిరగవలసిన అవసరం లేదు నేరుగా మీ ఇంటి కే వస్తుంది. కేవలం ఒకసారి కనెక్షన్ డిపాజిట్, సెక్యూరిటి డిపాజిట్ మొత్తం 6800/- చెల్లించి మా వద్ద గ్యాస్ కనెక్షన్ పొదగలరని, ఈ ఒక స్కీమ్ కాకుండా మరో రెండు స్కీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. అవి నేరుగా శంకర్‌పల్లిలోని మా బ్రాంచ్ ఆఫీస్ కు వచ్చి వివరాలు తెలుసుకోగలరు అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదీశ్, దుర్గా రావు,విష్ణు, సిధార్ బాబు, సంతోష్ శుత, జగదీశ్, అర్జున్ కేతా, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## నవాబుపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ అపూర్వ సమ్మేళనం...

**నాడు చదువు చెప్పిన గురువులకు ఆత్మీయ సత్కారం...**

**ఆడుతూ పాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చెసుకున్న పూర్వవిద్యార్థులు...**

**చిగురుమామిడి, వెలుతురు జనవరి 28:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-03వ పదో తరగతికి చెందిన దాదాపు 50మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిశారు. చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియా వేదికగా కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు. చిన్ననాడు చేసిన అల్లరి పనులు, గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ పరిస్థితులు, జీవనోపాధి గురించి



ఒకరినొకరు పలకరించుకున్నారు. కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు, బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.కేక్ కట్ చేసిన అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు సత్యనారాయణ రెడ్డి, వడ్డేపల్లి మల్లేశం, సురేందర్, రాజయ్య, మనోహర్, వసంత, రామచందర్, పూర్వవిద్యార్థులు రజిని, అపర్ణ, బాబాయ్, భాగ్యలక్ష్మి, స్వప్న, పద్మజ బి రజిత, తిరుమల, శైలజ, సువర్ణ, వరలక్ష్మి, రజిత, రజిత, తిరుమల, లావణ్య, శ్రీలత, రజిత, బి లింగేశ్వరి, బత్తిని సురేందర్, కాంతాల మహిపాల్ రెడ్డి, రవీందర్, అజయ్, చెప్యాల శ్రీనివాస్, సంతోష్, సీతా రవి, శ్రీనివాస్, శ్రీనివాస్, బొల్లి సంపతి, సతీష్, రమేష్, నాగరాజ్. కొమురయ్య, చెప్పాల సంతోష్, సీత తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా
# మాచర్ల కొమ్మాలు ఏకగ్రీవ ఎన్నిక

**ఖానాపురం, వెలుతురు జనవరి 28:**
గీత పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ రంగాపురం రిజిస్ట్రేషన్ నెంబర్ 01/wgl-r/2023 సంఘం కార్యాలయంలో సంఘం ఏర్పడిన తరువాత మొట్టమొదటి సహకార ఎన్నికలు 28/01/2024 రోజున జరిగినవి సహకార ఎన్నికల గురించి సర్వ సభ్యులందరూ సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించనైనది అధ్యక్షులు శ్రీ మాచర్ల కొమ్మాలు గారిని, ఉపాధ్యక్షులు శ్రీ బత్తిని వెంకటేశ్వర్లు గారిని, కార్యదర్శి శ్రీ కొయ్యడి శ్రీనివాస్ గారిని, డైరెక్టర్లు గా శ్రీ నాలం ఉపేందర్ గారిని రాజారాం వేణు గారిని బత్తిని రవీందర్ గారిని సొంటి లక్ష్మయ్య గారిని నాలం శ్రీను గారిని శ్రీ కందుల ఉపేందర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సమావేశానికి ఎలక్షన్ అధికారి శ్రీ శ్రావణ్ రెడ్డి సార్ గారు మరియు సంఘ సభ్యులు కత్తి బిక్షపతి గారు గోపగాని ప్రభాకర్ బుర్ర సాంబయ్య మదూరి సాంబయ్య మదూరి శీను బందారపు కొమురయ్య మదూరి కుమారస్వామి కుల పెద్దమనిషి శ్రీ బొమ్మెర దూడయ్య గారు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా: డా.ముజీబ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) గారిని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బోర్డ్ సొసైటీ, గచ్చిబౌలి కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా సొసైటీ అధ్యక్షులు



శ్రీ. కనకమామిడి స్వామి గౌడ్ గారు ఆదివారం రోజున జరిగిన బోర్డ్ సమావేశంలో తెలిపారు. డా.ముజీబ్ గారు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి రాబోయే రోజుల్లో సొసైటీని మరింత అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర వహిస్తానని, సొసైటీ అధ్యక్షులు, కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మరియ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ లకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.



**ఇబ్రహీంపట్నం వెలుతురు జనవరి 28:** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం(వీర)పట్నం నియోజకవర్గం పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ గంటా ప్రభాకర్ రెడ్డి గారి నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమం రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు శ్రీ.బోసుపల్లి ప్రతాప్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, షకీల్ మీర్జా, బాల్ రెడ్డి, మధు తదితరులు వీక్షించడము జరిగింది.

## గురుకులాలకు స్వంత భవనాలతో
# ప్రజాధనం ఆదా అవుతుంది

### బాలల హక్కుల సంక్షేమ సంఘం (బి హెచ్ ఎస్ ఎస్)

**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:**
సమీకృత గురుకులాలకు ప్రభుత్వ స్వంత భవనాలు నిర్మించడానికి యుద్ధప్రాతిపదికన స్థలశోధనకు అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించడం శుభ పరిణామమని తెలుపుతూ బాలల హక్కుల సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. మెజారిటీ గురుకులాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నవి. అద్దెల పేరుతో గత ప్రభుత్వ పాలకులు దోపిడీ చేశారు. ప్రభుత్వం ఓన్ టైం ఇన్వెస్ట్ చేసి స్వంత భవనాలు నిర్మిస్తే ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా గురుకులాల నిర్వహణ మరింత సమర్ధవంతంగా నిర్వహించడానికి ఆస్కారం వుంటుంది. ప్రజా ధనం ఆదా చేయవచ్చు.






**హైదరాబాద్ వెలుతురు జనవరి 28:** ఆదివారం రోజున ఎన్ఎఫ్‌సి యాదవ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ రిలీజ్ కార్యక్రమాన్ని పాల్గొని మరియు NFCలో పనిచేస్తున్న యాదవ ఉద్యోగులందరికీ కూడా శుభాకాంక్షలు తెలియజేసిన ఎం బి కృష్ణ యాదవ్ టియోప (TYOPA) రాష్ట్ర అధ్యక్షులు. మరియు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు.







జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్.

# నేను నిద్రపోను... మిమ్ముల్ని నిద్రపోనీయ్యను

**ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీని అందుబాటులోకి తేవాల్సిందే.**

**కోవిడ్, డిజైన్ మార్పువల్లే నిర్మాణంలో జాప్యమని వెల్లడించిన రైల్వే అధికారులు.**

**రాష్ట్ర ప్రభుత్వ సహకారం లోపించిందని వెల్లడి.**

**త్వరలోనే ఉప్పల్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తామని హామీ.**

**జమ్మికుంట వెలుతురు జనవరి 28:**
జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో జాప్యానికి కోవిడ్, డిజైన్ మార్పుతోపాటు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కూడా ప్రధాన కారణమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్న ఈ ఆర్వోబీ నిర్మాణం విషయంలో గత ప్రభుత్వ సహకారం లోపించిందన్నారు. ప్రస్తుతం ఆయా సమస్యలన్ని అధిగమించి పనులు కొనసాగుతున్నాయని, వచ్చే ఆగస్టు నాటికి ఆర్వోబీ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అప్పటిదాకా తాను నిద్రపోనని, అధికారులను నిద్రపోనీయనని అన్నారు. ఇకపై ఎప్పటికప్పుడు పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తానని చెప్పారు.
ఈరోజు సాయంత్రం ఉప్పల్ ఆర్వోబీ వద్దకు వచ్చిన బండి సంజయ్ పనుల పురోగతిని పరిశీలించాను. 2017లో ప్రారంభమైన ఆర్వోబీ పనులు 6 ఏళ్లు దాటినా ఎందుకు పూర్తి కాలేదని అధికారులను ప్రశ్నించారు. ఆర్వోబీ పనులన్ని పరిశీలిస్తూ.. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.
2017లో ప్రారంభమైన జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో తీవ్ర జాప్యానికి కారణం కోవిడ్, డిజైన్ మార్పే కారణమని అధికారులు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్నామని, రాష్ట్ర అధికారుల సహకారం కూడా లోపించిందని తెలిపారు.
డిజైన్ మార్పు జరిగిన తరువాత అంచనాల విలువ పెరగడం, కాంట్రాక్టర్ మార్పుతో నిర్మాణంలో జాప్యం జరిగిందన్నారు. రీ టెండర్ నిర్వహించి పనులు మొదలు పెట్టామని, ఆగస్టులోపు పనులు పూర్తి చేస్తామని తెలిపారు. దీంతోపాటు అతి త్వరలోనే ఉప్పల్ రైల్వే స్టేషన్ ను కూడా సమగ్రంగా అభివృద్ధి చేస్తామని, ఈ మేరకు కేంద్రం నుండి నిధులు తీసుకొస్తామని వెల్లడించారు.
అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తాను ఎన్నికల కోసం ఇక్కడికి రాలేదన్నారు. కరీంనగర్ ఆర్వోబీతోపాటు ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణంలో పురోగతిపై ఇప్పటికే పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించానని తెలిపారు. రాబోయే ఆగస్టులోపు ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అధికారులు హామీ ఇచ్చారు.
కేంద్ర నిర్లక్ష్యంవల్లే ఆర్వోబీ నిర్మాణంలో జాప్యం జరిగిందంటూ బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ చేసిన ఆరోపణలపై స్పందిస్తూ%"%.10 ఏళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉంది కదా?.. ఎందుకు పూర్తి చేయలేకపోయారు? ఇది రాష్ట్ర, కేంద్ర భాగస్వామ్యంతో నిర్మిస్తున్నదే కదా%"% మరి ఎందుకు సహకరించడం లేదు? నీ మేధావితనం ఎందుకు పూర్తి చేయలేకపోయింది? నువ్వు పార్లమెంట్ లో మాట్లాడిన అని చెప్పినవ్ కదా%"% దేనికి ఉపయోగపడ్డది? కేసీఆర్ కుటుంబానికి ఆస్తులు సంపాదించడానికి, బ్లాక్ మెయిల్ చేయడానికే నీ మాటలు ఉపయోగపడ్డాయి కానీ ప్రజలకు ఒరిగిందేమిటి? టిప్పర్ లో పట్టేనన్ని దరఖాస్తులిచ్చిన మేధావి.. ఒక్క పని కూడా ఎందుకు సాధించలేకపోయారని ప్రశ్నించారు.

## సారును కారును గ్యారేజ్‌కు పంపిన
# అణగారిన వర్గాలా, ప్రజలా.....!

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చ-నందుకూ, ప్రజల ప్రాథమిక పౌర, మానవ హక్కులను హరిస్తూ నిత్య నిర్బంధంతో పాలన సాగించినందుకూ, రాష్ట్ర సహజ వనరులను ప్రైవేట్ ఆస్తులుగా మార్చుకుంటూ కొల్లగొ-ట్టినందుకూ భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు ఓటు ఆయుధంతో కూల్చేశారు. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. ఇక స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్ల నుంచి కూడా మన దేశంలో గత 75 ఏళ్లుగా ఏర్పడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలను నిర్లక్ష్యం చేయటం వల్లే ప్రతస్తు పరిస్థితికి కారణం అని చెప్పక తప్పదు. ప్రధానంగా బీసీలకు హక్కులు, అవకాశాల కోసం రాజ్యాంగంలో స్పష్టంగా ఏర్పాటు చేసినా వారి అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు ఇంతవరకు ప్రారంభించలేదని, అణచివేతకు గురవుతున్నారన్నది నిశ్శందేహం. ఇకగత ప్రభుత్వం బిఆర్ఎస్ పదేండ్ల ప్రగతి పండగఅంటూ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్న సర్కార్.. ఈ 10 ఏండ్లలో సంక్షేమానికి చేసిన ఖర్చు చేసింది మాత్రం అంతంత గానే ఉంది . ఇక బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రకనల్లో ఉన్న గొప్ప.. తనం అమలులో లేదన్నదిప్రభుత్వ లెక్కలే స్పష్టం చేస్తున్నాయి. బీసీ, ఎంబీసీ. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో కేటాయించిన నిధులు.. వాస్తవంగా ఖర్చు చేసిన మొత్తంవివరాలు పరిశీలిస్తే అసలు సంగతి అర్థమైతుంది. సంక్షేమంపై చేసిన ఖర్చు వివరాలతో ఇటీవల ఒక రిపోర్ట్ తయారు చేశారు. దీంట్లో మొన్న మార్చివరకు ఒక్కో వెల్ఫేర్ డిపార్ట్ మెంట్లో ఎన్ని ఫండ్స్ ఖర్చు చేశారో పొందుపరిచారు. దీని ప్రకారం రాష్ట్రంలో వెల్ఫేర్ను సక్కగ పట్టించుకోలేదనేదితెలుస్తున్నది. నాలుగు వెల్ఫేర్ డిపార్ట్మెంట్లలో దేంట్లోనూ ఒక ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగారూ.5 వేల కోట్లు దాటి ఖర్చు పెట్టలేదు. పోయినేడాది మాత్రమే అదీ దళిత బంధు కొంతమేర అమలు చేసినందుకు ఎస్సీ వెల్ఫేర్ ఖర్చు పెరిగింది.2014-15 నుంచి 2022-23 వరకు రాష్ట్ర ప్రభుత్వం బీసీ. ఎంబీసీ .ఎస్సీ. ఎస్టీ. మైనార్టీ వెల్ఫేర్కు మొత్తం రూ1.35 కోట్లుకోట్ల మేర బడ్జెట్ కేటాయింపులుచేసింది. అయితే ఇందులో రిలీజ్ చేసిన నిధుల ౦సగం మాత్రమే. మొత్తం రూ.79 వేల కోట్లుఖర్చు చేసింది. అంటే ప్రతి ఏడాది యావరేజ్‌గా నాలుగు డిపార్ట్మెంట్లలో రూ.9 వేల కోట్ల ఖర్చుచేసింది.

### ఇక అసలు విషయానికి వద్దాం

సమాజం ఎప్పటికప్పుడు మారుతుంది. ప్రజల్లో కూడా దానికి అనుగుణంగా మార్పులువస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక,పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లోవేగంగా మార్పులు జరుగు తున్నాయి. ఆధునికటెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈపరిణామ క్రమంలో కులవృత్తులు చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకుఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు,వర్గాలకుయాంత్రీకరణ-కార్పొరేటీకరణ దక్కాలి. కానీప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్,ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగికులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులుమరుగున పడ్డాయి. జేసీబీలు, హిటాచీ మెషిన్లతోవడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు.ట్రాక్టర్లు-సా మిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి,నేత మిల్లులు రావడంతో నేత వృత్తి, బ్యూటీపార్లర్లు,హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగళి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయెలరీ షాపులతో విశ్వబ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1974లో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2014 వరకు దీని ద్వారా లక్షలాది మందికి సబ్సిడీ రుణాలు అందాయి. రజక, నాయీబ్రాహ్మణ. ఫెడరేషన్లను 1976 లో స్థాపించారు. కొన్ని బీసీ సంఘాల విజ్ఞప్తి మేరకు అప్పటి కాంగ్రెస్ పార్టీ మేరకు 2006-2007లో వడ్డెర, విశ్వబ్రా హ్మణ, ఉప్పర, మేదర, శాలివాహన, భట్రాజు, పూసల, దర్జీ, వాల్మీకి, గీత, సంచార జాతుల ఫెడ రేషన్లను రెండు దఫాలుగా ఏర్పాటు చేశారు. బీసీ కార్పొరేషన్, ఫెడరేషన్ల ద్వారా ఇచ్చిన మార్జిన్ మనీ రుణాలను మాఫీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా 2007లో 18 లక్షల మంది బీసీ లబ్దిదారులకు చెందిన దాదాపు రూ.800 కోట్ల రుణాలను మాఫీ చేశారు. మార్జిన్ మనీ రుణాల స్కీము ఎత్తేయాలని, మొత్తం సబ్సిడీ రుణాలు ఇవ్వా లని కోరగా 20 శాతం సబ్సిడీ రుణాల పథకాన్ని ప్రారంభించారు.

### సబ్సిడీ రుణ పథకాలకు కొత్త రూపు

గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పడ్డ తర్వాత సబ్సిడీ రుణాల పథ కానికి సీఎం కేసీఆర్ కొత్త రూపు ఇచ్చారు. లక్ష రూపాయల రుణం వరకు 80%, రెండు లక్షల వరకు 70%,




3 లక్షల వరకు 60%, ఆపై రుణాలకు 50% సబ్సిడీ ఇచ్చేలా స్కీములను డిజైన్ చేశారు. స్కీముల డిజైన్ బావుంది కానీ, రుణాలు మాత్రం ఇవ్వడంలేదు. ఈ ఏడేండ్లలో 2015-16లో 3.36 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 50 వేలమందికి, 2018లో 5.77 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 40 వేల మందికి రుణాలు మంజూరు చేశారు. రాష్ట్రంలో 60 లక్షల బీసీ కుటుంబాలు ఉంటే ఏడేండ్లలో 90 వేల మందికే సబ్సిడీ రుణాలు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2015లో అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటైంది. అయితే బీసీ కార్పొరేషన్. ఎంబీసీ కార్పొరేషన్లకు కొన్ని ఫెడరేషన్లకు మాత్రమే బడ్జెట్ కేటాయిస్తున్నారు. సబ్సిడీ రుణాలు మాత్రం ఇవ్వడం లేదు.రుణాలు మాత్రం ఇయ్యట్లే సబ్సిడీ రుణాలు ఇస్తామని ఈ ఏడేండ్లలో రెండుసార్లు నోటిఫికేషన్లు ఇచ్చి బీసీ కులాల అభ్యర్థులనుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. 2014-15 లోనోటిఫికేషన్ జారీ చేసినప్పుడు బీసీ కార్పొరేషన్ ద్వారా 1,62,000 దరఖాస్తులు, బీసీ కుల ఫెడరేషన్ల ద్వారా 1,33,000 దరఖాస్తులు వచ్చాయి.కానీ సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదు.2017లో మళ్లీ దరఖాస్తులను ఆహ్వానించగా..అప్పట్లో 5,77,000 పైగా దరఖాస్తులు వచ్చాయి.2018లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు 40 వేలమందికి రూ.50 వేల చొప్పున సబ్సిడీ రుణాలిచ్చి చేతులు దులుపుకున్నారు. మిగతా 5.37,000వేల మంది రుణాలు ఎప్పుడు వస్తాయని కాళ్లుఅరిగేలా ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా.. జవాబుచెప్పే దిక్కు లేదు. ఒక్కో బీసీ కుల ఫెడరేషన్ కురూ.200 కోట్లు కేటాయిస్తామని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ, బడ్జెట్ లో చూస్తేపది పైసలు కూడా కేటాయించలేదు. ఫెడరేషన్లలో పనిచేసే వారి జీతభత్యాలకు కూడా నిధులు కేటాయించలేదు. అసెంబ్లీ ఎన్నికలకు ముందుప్రతి దరఖాస్తు దారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు.వాస్తవానికి రాష్ట్రంలో 60 లక్షల బీసీ కుటుంబాలు ఉన్నాయి. అయితే సరైన ప్రచారం లేకపోవడంతో సబ్సిడీ రుణాలకు 5,77,000 దర ఖాస్తులే వచ్చాయి. మరోవైపు రెండేండ్లుగా కొత్త రుణాల కోసం నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి లక్షల మంది ఎదురు చూస్తున్నారు.

### పాలక మండళ్లు ఏర్పాటు చేయలే

టీఆర్ఎస్ పాలనలో 13 బీసీ కుల ఫెడరేషన్లకు పాలక మండళ్లు ఏర్పాటు చేయ లేదు. దీంతో ఈ ఫెడరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. వీటిలో దర్జీ, సంచార జాతుల ఫెడరేషన్ల ఉనికే లేదు. ఈ రెండూ ఉన్నాయో లేదో కూడా తెలియని పరిస్థితి ఉంది. రుణాలు ఇవ్వకుండా, పాలక మండళ్లు ఏర్పాటు చేయకుండా ఈ కులాల నాయకత్వాన్ని అణచివేస్తున్నారనే విమర్శలు వస్తున్నా రాష్ట్ర ప్ర భుత్వం పట్టించుకోవడం లేదు. ఈ ఫెడరేషన్లకు పాలక మండళ్లను ఏర్పాటుచేస్తే ఈ కులాల నాయ కత్వం పెరుగుతుంది. వారిలో చైతన్యం వస్తుంది. కులాల సమస్యలపై అవగాహన ఉన్న వారు తమకు కావలిసిన పథకాలను డిజైన్ చేయగలరు. బీసీ ఫెడ రేషన్లను కార్పొరేషన్లుగా మార్చాలని, కొత్తగా మరో 42 బీసీ కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని మంత్రి గంగుల కమలాకర్కు ఇటీవల బీసీ కుల సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఆంధ్రప్రదేశ్ లో 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాక చైర్మన్ తోపాటు 11 మంది డైరెక్టర్లను నియమించారు. అదే విధంగా మన రాష్ట్రంలో ఇప్పుడున్న 13 ఫెడరేషన్లతోపాటు మున్నూరు కాపు, యాదవ, కుర్మ, ముదిరాజ్, పద్మశాలి, ఆరెకటిక, జంగమతదితర 42 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదు. 20వేల కంటే ఎక్కువజనాభా కలిగిన ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ఆయా కులాల నాయకత్వం పెరుగుతుంది. ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కింది స్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాలకు ఎంబీసీ కార్పొరే షన్ ద్వారా, సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. గత ప్రభుత్వం బిసి కులాలకు కేటాయించిన బడ్జెట్ లు 2014-15. కేటాయింపు.2,020. ఖర్చు.1,090. 2015-16. కేటాయింపు2,172. ఖర్చు.1,074. 2016-17. కేటాయింపు 2,537. ఖర్చు.2,832. 2017-18. కేటాయింపు.5,070. ఖర్చు.2,856.2018-19.కేటాయింపు 5,960. ఖర్చు.3,863.2019-20. కేటాయింపు.4,528. ఖర్చు.3,221.2020-21. కేటాయింపు.4,356. ఖర్చు.3,023.2021-22. కేటాయింపు.5,522. ఖర్చు.3,178.2022-23. కేటాయింపు.5,697. ఖర్చు.3,350.
అసలు 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 5000 కోట్ల రూపాయలు కేటాయిస్తానని బీసీలకు ఆశ పెట్టింది కానీ ఈ పది సంవత్సరాల్లో బీసీ వర్గాలకు బడ్జెట్ కేటాయింపులు దాదాపు మొత్తం చూస్తే.37.862 కోట్లు కాగా ఖర్చు చేసింది మాత్రం సుమారు.24.847 కోట్లు మాత్రమే. ఇక బీసీ బందు అంటూ గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలకే చెందిందనేది నగ్నసత్యం.

### కుల వృత్తులను దెబ్బతీసిన కరోనా

యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. మరోవైపు కరోనా కాలంలో మహమ్మారిదెబ్బతోకుల వృత్తులు-చేతి వృత్తులు దెబ్బతిన్నాయి. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం గత కరోనా కాలంలో ఒక్క కులాన్ని కూడా ఆదుకోలేని పరిస్థితి. ఇక వేరే రాష్ట్రాలలో కరోనా దెబ్బతిన్న కుల వృత్తుల కుటుంబాలకు రూ.10 వేల చొప్పున కర్నాటక ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం . రూ.10 వేల చొప్పున అన్నికుల వృత్తుల వారికి అందజేసింది. గుజరాత్ ప్రభుత్వం రూ.15 వేల చొప్పున ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. గత ప్రభుత్వం మాత్రం బీసీ కుల వృత్తుల వారికి సాయం చేయడానికి ముందుకురాకపోవడం శోచనీయం. కనీసం కుల వృత్తులు-చేతి వృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన కూడా కెసిఆర్ ప్రభుత్వం ఈ అణగారిన కులాల పైన కనికరం కూడా లేకపోయింది. అందుకే అణగారిన ప్రజలు సారు కారును గ్యారేజ్ కు పంపారు అనేది నగ్నసత్యం. ఇకనైనా కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ఈ అణగారిన కులాల వైపు ముందుచూపుగా అడుగులు వేస్తారని ఆశిద్దాం.



- మన్నారం నాగరాజు
తెలంగాణ లోక్‌సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com